

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


రెండో టి20లో న్యూజిలాండ్ గెలుపు




సంపుటి : 14 | సంచిక :78 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 18-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం -మంత్రి నారా లోకేష్



అమరావతి బ్యూరో : రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. గుంటూరు జిల్లా చినకాకానిలోని మయూరి టెక్ పార్క్‌లో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఒప్పందాలకే పరిమితం కాకుండా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దయెత్తున పెట్టుబడులు సాధించిందని చెప్పారు. దేశానికి వచ్చిన 100 శాతం పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇందుకు ఇడిబి బృందానికి అభినందనలు తెలిపారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రాన్ని ఎంచుకున్నాయని తెలిపారు. రిలయన్స్ సిబిజి ప్రాజెక్టు వల్ల పెద్దయెత్తున ఉద్యోగాలొస్తున్నాయని, ఇది ప్రారంభం మాత్రమేనని పేర్కొన్నారు.నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలన్నారు. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించామని, వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాలని సూచించారు.

## హ్యాం రోడ్ల పేరిట వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు



దేశం మొత్తం జాతీయ రహదారులు సాధారణంగా 20 నుంచి 30 శాతం వరకు టెండర్లు తక్కువ ధరకు వెళ్తాయికానీ, ఇప్పుడు 15 నుంచి 20 శాతం అధిక ధరకు వెళ్తున్నాయి. తేడా 50 శాతం వస్తోంది. సీఓటీకి వెళ్లకుండా నేరుగా శాఖాపరమైన కమిటీ ఆమోదించేలా చేశారు. రాష్ట్రంలో హ్యాం రోడ్ల పేరిట రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్‌లో వారు మాట్లాడుతూ. ఆర్అండ్‌బీ రూ.12 వేల కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ రూ.6000 కోట్లు పది శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు పెట్టారు. రూ.1800 కోట్లు నేరుగా వస్తాయిడ నాలుగు రాష్ట్రాల ఎన్నికలకు ఆ మొత్తాన్ని పంపుతారు, జలయజ్ఞం కాదు ధనయజ్ఞం.. జేబులు దండుకుంటున్నారని నాడు తెలుగుదేశం, రేవంత్ రెడ్డి అంతటా చెప్పారు. చాలా పనుల బిల్లులు ఇవ్వడం లేదు, రోడ్లకు గుంతలు పడినా మరమ్మత్తులు చేయడం లేదు. కమీషన్ల కోసం హ్యాం రోడ్ల పేరిట వేల కోట్లు దండుకునేందుకు ప్లాన్ చేశారని ఆరోపించారు. దేశం మొత్తం జాతీయ రహదారులు సాధారణంగా 20 నుంచి 30 శాతం వరకు టెండర్లు తక్కువ ధరకు వెళ్తాయికానీ, ఇప్పుడు 15 నుంచి 20 శాతం అధిక ధరకు వెళ్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని రద్దు చేసింది. నాడు జలయజ్ఞంలో 3 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఉంటే.. ఇప్పుడు పది శాతం పెట్టారు.

## జిడిపికి చమురు దెబ్బ



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద పోకడలతో పశ్చిమాసియాలో రేపిన చిచ్చు.. భారత ఆర్థిక వ్యవస్థకు సెగ పెడుతోంది. వేల మైళ్ల దూరంలో ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా సంయుక్తంగా సాగిస్తోన్న మారణకాండ భారత జిడిపిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముడి చమురు బ్యారెల్ ధర 100 డాలర్లు దాటడంతో పాటు దానికి తోడు దేశంలో నెలకొన్న తీవ్రమైన గ్యాస్ కొరత సామాన్యుల వంటగది నుండి భారీ పరిశ్రమల వరకు అన్ని రంగాలను అతలాకుతలం చేస్తోంది. ప్రధానంగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేయడంతో భారత్ దిగుమతి చేసుకునే ఇంధన సరఫరాకు పెద్ద విఘాతం కలిగింది. దీనివల్ల దేశ వృద్ధి రేటు మందగించడమే కాకుండా, ద్రవ్యోల్బణం పెరిగి ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ఏజెన్సీలు, ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం 90 శాతం, వంట గ్యాస్ కోసం సగానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.

## బీమా రంగంలో ఎఫ్‌డిఐలను పెంచుతాం




2033 నాటికి అందరికీ ఆరోగ్య బీమా : మంత్రి నిర్మలా సీతారామన్
భారత బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెంచుతామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి ఆరోగ్య బీమా కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. 2033 నాటికి అందరికీ బీమా లక్ష్యాన్ని చేరుకుంటామని మంగళవారం మంత్రి రాజ్యసభలో ప్రకటించారు. బీమా రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. ఆర్థిక సంవత్సరం 2024-25లో ఇప్పటికే 58 కోట్ల మందికి బీమా రక్షణ లభించిందని వెల్లడించారు. బీమా రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెంచడం ద్వారా మార్కెట్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## సినీ నటి రేణు దేశాయ్ కేసులో పురోగతి -ఇద్దరి అరెస్ట్



హైదరాబాద్, మార్చి17: సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలను టార్గెట్ చేస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు తాజాగా సినీ నటి రేణు దేశాయ్(=వఅబ ఐవయిఱ ఝుంవ) దాఖలు చేసిన ఫిర్యాదుపై కూడా స్పందించారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... అ కొంతకాలంగా సోషల్ మీడియాలో తనపై , తన పిల్లలపై వస్తున్న అసభ్యకర కామెంట్లు, వ్యక్తిగత దూషణలపై రేణు దేశాయ్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## భారత ఐటికి ఎఐ ముప్పు




అవుట్‌సోర్సింగ్‌పై నీలినీడలు

బెంగళూరు : భారత విదేశీ మారకంలో అత్యంత కీలక పాత్ర పోశిస్తోన్న 300 బిలియన్ డాలర్ల విలువ చేసే ఐటి రంగం కృత్రిమ మేధా (ఎఐ) రూపంలో పెను సవాల్‌ను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా అవుట్‌సోర్సింగ్ ఐటి సేవలపై ఎక్కువ ఒత్తిడి నెలకొందని రిపోర్టులు వస్తోన్నాయి. డేటా ప్రాసెసింగ్, సాఫ్ట్‌వేర్ మెయింటెనెన్స్ వంటి సంప్రదాయ పనులను ఎఐ టూల్స్ వేగంగా ఆటోమేట్ చేస్తుండటంతో, ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది.

## ఇరాన్ చీఫ్‌ను హతమార్చిన ఇజ్రాయిల్




టెల్ అవీవ్ : ఇజ్రాయిల్ సైన్యం ఇరాన్ మిలటరీ చీఫ్‌ను హతమార్చాయి. ఇరాన్ బసిజ్ యూనిట్ కమాండర్ ఘోలమ్రెజా సోలేమానీని హతమార్చినట్లు ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) మంగళవారం ధృవీకరించాయి. ఇజ్రాయిల్‌లోని వార్తాపత్రిక జెరూసలెం పోస్ట్.. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ యొక్క బసిజ్ పారామిలిటరీ మిలీషియా అధిపతి ఘోలమ్రేజా సోలేమానీ, అతని డిప్యూటీ సయ్యద్ కరిషీ మరణించినట్లు వెల్లడించింది. వీరిని ప్రధాన కార్యాలయంలో కాకుండా.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడారాల ప్రాంతంలో చంపినట్లు మీడియా నివేదికలు వెల్లడించాయి.

## మార్చి 24న సాయి పేరెంటరల్ ఐపిఒ

ధరల శ్రేణీ రూ.372-392గా నిర్ణయం

ప్రముఖ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ కంపెనీ సాయి పేరెంటరల్ వచ్చే వారం ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే సెబీకి సమర్పించగా అనుమతులు జారీ అయ్యాయి.

## క్యూబాలో 5.8 తో భూకంపం



క్యూబాలో మంగళవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతతో నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం భూకంపం తెలిపింది.

## హెరిటేజ్కు ప్రోత్సాహకాల పంట

రూ.209 కోట్ల సంస్థకు రూ.59 కోట్ల నజరానా తిరుపతి జిల్లాలోని కసిపెంట్ల గ్రామంలో ఉన్న ప్రఖ్యాత పాల ఉత్పత్తి సంస్థ హెరిటేజ్కు భారీ ప్రోత్సాహకాలు కల్పించారు. రూ.209 కోట్ల విలువైన సంస్థకు వివిధ ప్రోత్సాహకాల రూపంలో ఏకంగా రూ.59 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీలో దీనిపై చర్చించిన అనంతరం ఈ ప్రోత్సాహకాలు ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం ఆరు రకాల ప్రోత్సాహకాలు ప్రకటించారు. సాంకేతిక వృద్ధి సబ్సిడీ కింద 25 శాతంతో రూ.34.93 కోట్లు ప్రోత్సాహకాన్ని ప్రకటించగా, ఎసిఎస్టి రీయంబర్స్మెంట్ కింద 10 శాతంతో రూ.17.80 కోట్లు, విద్యుత్ రీయంబర్స్మెంట్ కింద యూనిట్కు రూపాయి చొప్పున ఐదేళ్లకుగానూ రూ.98 లక్షలు, విద్యుత్ డ్యూటీ సడలింపు కింద రూ.98 లక్షలు, వడ్డీ సబ్వెన్షన్ కింద రూ.5 కోట్లు ప్రోత్సాహకం కింద ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను సత్కరించిన ఐఎంఏ రాష్ట్ర నాయకులు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆర్థిక సహకారం అందజేసిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు. నంద్యాల వైద్యుల దివ్యాంగుల సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం: ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు. దివ్యాంగ క్రీడాకారులకు సహకారం అందజేసి ప్రోత్సహిస్తాం. నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ. ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరగనున్న 24వ జాతీయ పారా (దివ్యాంగ) అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో షాట్ పుట్ విభాగంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో విజేతగా నిలిచి రాష్ట్రం తరఫున పాల్గొనేందుకు ఎంపికైన నంద్యాల జిల్లా దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను ఐఎంఏ రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్ లు గౌతమ్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు గౌతమ్ కు రెండు వేల రూపాయల నగదు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. నంద్యాల వైద్యులు దివ్యాంగులకు అందిస్తున్న సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం అని కొనియాడారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గౌతమ్ జాతీయస్థాయిలో కూడా విజేతగా నిలిచి రాష్ట్రానికి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.దివ్యాంగులలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ప్యాపిలి గ్రామ పంచాయతీ వేలంపాటలు పూర్తి: రూ. 12.66 లక్షలకు దక్కించుకున్న గొల్ల రామ్మోహన్

ప్యాపిలి -పల్లె వెలుగు





ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ఆదాయ వనరులకు సంబంధించి మంగళవారం బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వారపు సంత మార్కెట్, దినసరి కూరగాయల మార్కెట్, బస్టాండ్ రుసుము వసూలు మరియు కబేల నిర్వహణ హక్కుల కోసం ఈ వేలం నిర్వహించారు. పోటీగా సాగిన వేలం ఈ వేలంపాటలో మొత్తం 8 మంది పాటదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య సాగిన ఈ వేలంలో గొల్ల రామ్మోహన్ అనే వ్యక్తి రూ. 12,66,000/- పన్నెండు లక్షల అరవై ఆరు వేల రూపాయలు కు హెచ్చు పాట పాడుకొని వేలం దక్కించుకున్నారు. పర్యవేక్షణలో అధికారులు.. ఈ కార్యక్రమాన్ని డోన్ డివిజనల్ పంచాయతీ అధికారి నరసింహ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి గ్రామ ఉపసర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి పంచాయతీ అభివృద్ధి అధికారి శివ కుమార్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ వెంటనే వైదొలగాలి.. లేకుంటే ఉద్యమం తప్పదు

**బీఆర్ నాయుడు తీరుపై కాటసాని రామభూపాల్ రెడ్డి నిప్పులు.. తిరుపతిలో వైఎస్సార్‌సీపీ నేతల అరెస్టుకు నిరసనగా 32వ వార్డులో ఆందోళన**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పవిత్రతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతిలో వైఎస్సార్‌సీపీ నాయకులపై జరిగిన దాడిని, అక్రమ అరెస్టులను ఖండిస్తూ కల్లూరు అర్బన్ 32వ వార్డు ఇందిరమ్మ కట్ట వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళి - ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం కాటసాని మాట్లాడారు. టీటీడీ చైర్మన్ స్థాయి వ్యక్తిపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినా, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తప్పును ఎత్తిచూపిన తమ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం కూటమి ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని మండిపడ్డారు. కాటసాని రామభూపాల్ రెడ్డి చేసిన ప్రధాన విమర్శలు: అపవిత్ర పాలన: శ్రీవేంకటేశ్వర స్వామి సేవలో ఉండాల్సిన వ్యక్తి నైతిక విలువలు కోల్పోతే, అటువంటి వారు ఆ పదవిలో ఉండటానికి అనర్హులు. డ్రగ్స్ సంస్కృతి: కూటమి ప్రభుత్వ నాయకులు డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు దొరికిపోతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. కక్ష సాధింపు చర్యలు: సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు బనాయించడం, నాయకులను వేధించడం మానుకోవాలని హెచ్చరించారు. కార్యకర్తల హోరు.. రీసౌండ్! ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. టీటీడీ చైర్మన్ వెంటనే తప్పుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, కల్లూరు అర్బన్ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు మరియు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై ప్రత్యేక దృష్టి







**రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలను టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలింపు. భక్తులు తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారుల విజ్ఞప్తి.**

పల్లె వెలుగు శ్రీశైలం.

నంద్యాల జిల్లాలోని శ్రీశైల క్షేత్రం నందు ఉగాది మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం విచ్చేయుచున్న భక్తులతో శ్రీశైల క్షేత్రం రద్దీగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భద్రతాపరంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో శ్రీశైల క్షేత్రం నందు పోలీస్ అధికారులు భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాల క్రమబద్ధీకరణకు మొబైల్ వాహనాలను ఉపయోగించడం మరియు ఇదివరకే రోడ్లపై వాహనాలు నిలపరాదని మీడియా ద్వారా మరియు దేవస్థానం వారి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా తెలియజేయడం జరిగింది. కానీ కొంతమంది వాహనదారులు ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా ట్రాఫిక్ అంతరాయం కలిగేలా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు పార్క్ చేసుకోవడం జరిగింది.సదరు వాహనాలను పోలీస్ అధికారులు టోయింగ్ వెహికల్స్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. కావున భక్తులు తమ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసుకోకుండా రింగ్ రోడ్డు వైపు గల విశాలమైన పార్కింగ్ ప్రదేశాలలో మరియు ఆర్టీసీ బస్టాండ్ వైపు గల పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకోవాలని పోలీసు అధికారులు తెలియజేయడం జరుగుతుంది.

# నంద్యాలలో రంజాన్ సందడి 3,000 కుటుంబాలకు తోఫా పంపిణీ







**వైసీపీ నేతల సేవా కార్యక్రమం..పేదల ముఖాల్లో ఆనందం పూయించిన నాగిని రవి సింగారెడ్డి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని నంద్యాలలో సేవా కార్యక్రమాలు ఊపందుకున్నాయి.వైసీపీ ఉపాధ్యక్షుడు డా.దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి శిల్పా చారిటీస్ చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,స్వయంగా 3,000 పేద కుటుంబాలకు రంజాన్ తోఫాలను అందజేశారు. ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు,పండుగకు అవసరమైన సామగ్రి ఇవ్వడంతో పేదల ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ..రంజాన్ పండుగ అనేది కేవలం ఆచారం మాత్రమే కాకుండా సేవా భావానికి ప్రతీక అని అన్నారు.పేదలతో పండుగ ఆనందాన్ని పంచుకోవడం తమ ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. డా.దాల్మిల్ అమీర్ మాట్లాడుతూ..పేదల సంక్షేమం వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.సమాజంలో ఐక్యత,సహకారం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలకమని అన్నారు. పంపిణీ కార్యక్రమం సందర్భంగా ప్రజలు భారీగా హాజరై నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.నాయకుల సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ "ఇదే నిజమైన పండుగ స్ఫూర్తి"అంటూ అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు, శిల్పా చారిటీస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తాం




సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. రామాంజనేయులు.




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ రాజీలేని పోరాటాలను ఉధృతం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జిల్లా సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమితి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్ రంగా నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ..అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ మీద ఏకధాటిగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని చంపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఖండించారు. గతంలో వెనిజులా మీద దండెత్తి అరెస్టు చేయడం, ఇప్పుడు ఇరాన్ ముడిచమురు సంపద కోసం అణు ఆయుధాల సాకుతో ఆ దేశాన్ని ఆక్రమించుకోవాలని చూడటం అన్యాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడి మరణానికి కనీసం సంతాపం కూడా ప్రకటించకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ యుద్ధం వల్ల హార్మోజ్ జలసంధిలో నౌకాయానం నిలిచిపోతే భారత్‌కు రావాల్సిన ముడి చమురు, గ్యాస్, యూరియా దిగుమతులు దెబ్బతిని దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని, తద్వారా నిత్యావసరాల ధరలు పెరిగి కొనుగోలుదారుల ఆర్థిక స్థితి క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సాయం ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 24వ తేదీన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి, నిర్మాణానికి రూ. 5 లక్షలు అందించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేపట్టిన గడపగడపకు సీపీఐ, నిధుల సేకరణ కార్యక్రమాలను కార్యకర్తలు విజయవంతం చేశారని, పార్టీకి కార్యకర్తలే బలమైన పునాదులని కొనియాడారు. వచ్చే ఆరు నెలల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలంగా పోటీ చేస్తుందని తెలిపారు. ఏప్రిల్ 6, 7 తేదీల్లో నందికొట్కూరు పట్టణంలో నిర్వహించబోయే ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభలను కార్మికులు, నాయకులు జయప్రదం చేయాలని కోరారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు నిర్వహించిన దివంగత చదువుల రామయ్య శతజయంతి ఉత్సవాలను ఏడాది పాటు నిర్వహిస్తామని, మార్చి 22న ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులకు, ఏప్రిల్ 9న కొలిమిగుండ్ల రామ్ కో సిమెంట్ ఫ్యాక్టరీ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతారని వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుంకయ్య. మోటారాముడు. వై.భార్గవ్. నాగ రాముడు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు.పి.మురళీధర్. జి లక్ష్మీదేవి భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు నారాయణ ప్రతాపు సూర్యనారాయణ జి సోమన్న. సంజీవులు సూర్యనారాయణ హరినాథ్. శివయ్య.సామెలు, నారాయణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారెడ్డి, సోమన్న, ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, జిల్లా కార్యవర్గ, జిల్లా సమితి సభ్యులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం నీటిని సంరక్షించి రాయలసీమ సాగు, త్రాగునీటి హక్కులను కాపాడాలి



కేసి కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి. జిల్లా కలెక్టర్ కి బొజ్జా దశరథరామిరెడ్డి వినతి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

శ్రీశైలం ప్రాజెక్టు జల నిర్వహణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి సవివరమైన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, కార్యవర్గ సభ్యులు నిట్టూరు సుధాకర్ రావుతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సమావేశమై రాయలసీమ హక్కులకు సంబంధించిన పలు జీ.ఓలు మరియు కీలక అంశాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. కేసీ కెనాల్‌కు సంబంధించి అమల్లో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, బచావత్ ట్రిబ్యునల్ నిబంధనలు మరియు రాష్ట్ర విభజన చట్టంలోని విధానాలను వివరిస్తూ వాటిని పరిగణలోకి తీసుకుని నీటి విడుదలపై తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. సాగునీటి సలహా మండలి సమావేశానికి ముందుగానే రైతులు విస్తృతంగా రబి పంటలు సాగు చేసిన నేపథ్యంలో, కేసీ కెనాల్ ఆయకట్టుకు ముచ్చుమర్రి మరియు మల్యాల ఎత్తిపోతల పథకాల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కుందూ నది పరివాహక ప్రాంతంలో నంద్యాల వరకు త్రాగునీటి అవసరాల కోసం అలగనూరు కాలువ ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్‌కు సమృద్ధిగా నీటి ప్రవాహం వచ్చిన నేపథ్యంలో, ప్రాజెక్టు నిబంధనల ప్రకారం 854 అడుగుల కనీస నీటి మట్టం కంటే దిగువకు నీటిని విడుదల చేయకుండా, విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేసి నీటిని నిల్వ ఉంచాలని కోరారు. రాబోయే సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా నీటిని సంరక్షించడం అత్యవసరమని తెలిపారు. త్రాగునీరు మరియు సాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రాయలసీమ ప్రాంత నీటి హక్కులను కాపాడుతూ భవిష్యత్తులో నీటి సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, కేసీ కెనాల్‌కు మరో తడవ నీటి విడుదల చేపడతామని ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి హామీ ఇచ్చారు.

ఈరోజు అనగా తేదీ:- 17/03/2026 ఆదోని పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా, ఆదోని నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు వై. సాయి ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, ఇప్పటివరకు ప్రజలకు సేవలందించిన ప్రతి వార్డు కౌన్సిలర్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పార్టీ కోసం, ప్రజల కోసం వారు చేసిన కృషిని కొనియాడారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆదోని పట్టణంలోని ప్రతి వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని, ప్రతి ఒక్కరూ తిరిగి ఘనవిజయం సాధించి వార్డు కౌన్సిలర్లుగా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు.



# వ్యవసాయానికి ఊపిరి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 17:

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం ఊపిరి పోస్తోందని బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం గురించి రైతులకు వివరించే విధంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయంలో అన్నదాతలు అనుసరించాల్సిన పంచ సూత్రాల ను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి సింధు, తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్ ఖాన్, అంజాత్ ఖాన్, నాగేశ్వరరావు, నందయ్య,బూత్ కన్వీనర్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూరు మండలంలోని బి కోడూరు, నారాయణపురం, పార్నపల్లి, చిన్నదేవలాపురం, కడమల కాలువ,ఈ ర్నపాడు గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు.

# మహిళలకు చీరలు పంపిణీ





నంద్యాల ప్రతినిధి. మార్చి 17 (పల్లె వెలుగు):

భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యం లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలకు, దూదేకుల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబుబాష , షబ్బీర్ , ఖాద్రి ,నిజాముద్దీన్ , కేశవ ఆచారి , వెంకట సుబ్బయ్య , దూదేకుల హుస్సేన్ బీ , జాహిద బేగం వీరికి నా హృదయపూర్వక ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మా నాన్న ధనాల గంగరాజు చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది .భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లయన్ దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పేదలకు సేవ చేయడమే భాను సంస్థ లక్ష్యం అని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమం లో పాల్గొన సభ్యులు ధనాల శ్వేత, విజయ్ పాల్, వరప్రసాద్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు



కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

రంజాన్ పండుగను పురస్కరించుకొని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం బస్టాండ్ సమీపంలోని పాత ఈద్గా, సంతోష్ నగర్‌లోని ఈద్గాలను ఆయన పరిశీలించారు. స్వచ్ఛత పనులు, పెయింటింగ్, తాగునీటి సరఫరా వంటి కనీస సౌకర్యాలను పండుగ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈ నరేష్, ఏఈ షేక్షవలి, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల పై గుదిబండ మోపిన మోడీ







**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 17**

పండగలు పరీక్షలు దృష్టిలో పెంచుకుని గృహ, హాస్టల్స్ వినియోగదారులకు సిలిండర్లు పంపిణీ చేయాలి యుద్ధం సాకుతో గ్యాస్ సిలిండర్ లను కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ లో విక్రయిస్తున్న ఏజెన్సీల పర్మిషన్ ను రద్దు చేయాలని ధర్నా.. పండగలను పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సిలిండర్ బుక్ చేసుకున్న గృహ మరియు హాస్టల్స్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చెయ్యాలని,అదేవిధంగా యుద్ధం సాకుతో కృత్రిమ కొర త సృష్టించి బ్లాక్ లో సిలిండర్లు విక్రయిస్తున్న ఏజెన్సీల పర్మిషన్ ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో గీతా మందిరం సమీపంలో ఉన్న హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకి గిఫ్ట్ గా మహిళపై భారం మోపెందుకే గ్యాస్ ధరలను అమాంతంగా పెంచారని, వంటగ్యాసు పై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ బండపై 115 రూపాయలు పెంచడం దుర్మార్గమన్నారు. ముఖ్యంగా ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండగల్లో గ్యాస్ ధర పెంచి గిఫ్ట్ ఇచ్చిన మోడీకి 2029 ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఆంధ్రలో గ్యాస్ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న కూడా ధరలు పెంచి ఆదానీ అంబానీలకు కార్పొరేటర్ వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్యాస్ ధరలు పెంచడం అంటే సామాన్య ప్రజలపై భారం మోపడమేనని, పెంచిన గ్యాస్ ధర తక్షణమే ఉపసంహరించుకొని సిపిఐ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడి రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారిందని విమర్శించారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. మోడీ దేశ భవిష్యత్తుని ట్రంప్ కాళ్ళ దగ్గర పెట్టేసారని ఏద్దేవా చేశారు. నేడు ఆ భారాన్ని ప్రజలపై నెట్టడం ఘోరమని ఇప్పటికే నిత్యవసరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు ములిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చందంగా ఉందన్నారు. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్ కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న ఒకటిన్నర రోజుకే అందించాలని చెప్తున్న అందుకు విరుద్ధంగా ఏజెన్సీ లు కృత్రిమ కొరత సృష్టించి గ్యాస్లను బ్లాక్లో 1500 నుండి 2000 రూపాయల వరకు అమ్ముతున్నారని వారి ఆవేదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావలి, తిమ్మా గురుడు, మల్లికార్జున గౌడ్,మాలిక్, వీరేష్,నరసింహులు, హుస్సేన్,నరసప్ప,గోపాల్, దస్తగిరి, వీరేంద్ర,వీరాంజిగౌడ్, నాగరాజు,ప్రభు,రాజు,సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముడి కళ్యాణ మహోత్సవానికి వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు కి ఆహ్వానం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు ఉన్న కోదండ రామాలయం నందు శ్రీ రామనవమి పండుగ సందర్భంగా నిర్వహించే శ్రీ రాముని కల్యాణ మహోత్సవానికి వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ని ఆలయ కమిటీ సభ్యులు సగౌరవంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తనవంతగా ఈ కార్యక్రమానికి 5000/-వేళా రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మరియు నందమూరి నగర్ కోదండ రామాలయం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యం: డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**పల్లె వెలుగు -డోన్**

విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ప్యాపిలి మండల కేంద్రంలోని అంబేద్కర్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. తొలుత అంబేద్కర్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, నేరుగా విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా రుచిగా ఉంటుందా అని ఆరా తీశారు. అనంతరం వంటశాలను పరిశీలించి, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. అధికారులకు హెచ్చరిక వసతి, ఆరోగ్యం, తాగునీటి విషయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: విద్యార్థులకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో ఎటువంటి అలసత్వం వహించరాదు. ఆహార నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కేజీబీవీలో తనిఖీ అనంతరం పట్టణ సమీపంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కోట్ల, అక్కడ వంటశాలలను, పరిసరాల శుభ్రతను పరిశీలించారు. పారిశుధ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత మెరుగైన వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం







**-ఇమాములు, మౌజన్ లకు 24 గంటల వ్యవధిలో అకౌంట్లకు గౌరవ వేతనం జమ**

**-చంద్రబాబు మైనారిటీ ల పక్షపాతి**

**-హామీలను నెరవేర్చడమే లక్ష్యం**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి, మార్చి 17. పల్లె వెలుగు:**

రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధికి,సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యాచరణ బద్ధంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ముందుకెళు తున్నదని మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రంజాన్ పర్వదినానికి రెండు రోజులు ముందే రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్ లకు ఒకేసారి 6 నెలల గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడమే కాకుండా, కేవలం 24 గంటల లోపలే ఆ మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో 16వ తేది సాయంత్రం జరిగిన రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఇమాములు,మౌజన్ల గౌరవ వేతనం నిమిత్తం రూ.45 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధుల విడుదల చేస్తూ అదే రోజు రాత్రే మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ జీవో జారీ చేశారని మంత్రి వెల్లడించారు. ఒకేసారి గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ ప్రక్రియ ను 24 గంటల పూర్తి చేయడం కూడా జరిగిందని కూడా మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా 5,000 మంది ఇమామ్‌లకు ఆరు నెలల వేతనం కింద రూ.30 కోట్ల చెల్లింపులు,5,000 మంది మౌజన్లకు ఆరు నెలల వేతనం కింద రూ.15 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతిగా సీఎం చంద్రబాబు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం 24 గంటలు కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ పర్వదినానికి రెండు రోజుల ముందే ఇమాములు, మౌజన్ లకు రూ. 45 కోట్లు మొత్తాన్ని గౌరవ వేతనం చెల్లింపు పట్ల రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల తరపున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం ఆహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# నూతన వాహన ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 17**







ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నూతన టాటా మోటార్ వాణిజ్య వాహనాన్ని ప్రారంభించడం జరిగింది. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు డిక్కీ కోఆర్డినేటర్ పల్లవి దిలీప్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద నాగరాజు అనే వ్యక్తికి ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందించే సబ్సిడీ లోన్ కింద వాణిజ్య వాహనాన్ని మంజూరు చేయించగా దానిని ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా నూతన టాటా మోటార్ కమర్షియల్ గూడ్స్ వెహికల్ ను అట్టహాసంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం అని అన్ని కులాలను సమానంగా చూసే పార్టీ ఏదైనా ఉందంటే అది తమ కూటమి ప్రభుత్వమేనని తప్పకుండా ఆ ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ వారు అందరితోపాటు సమానంగా ఎదగాలని అన్ని సమాన అవకాశాలు వారు కూడా అందిపుచ్చుకోవాలని వారికి ప్రభుత్వం తరఫున ఎదగడానికి లోన్ ద్వారా వెహికల్స్ ను అందించి తద్వారా వారు సొంత కాళ్లపై నిలబడాలని వారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలని కూటమి ప్రభుత్వం వారి వైపున నిలబడిందని అన్నారు. ఇవేకాక ఆడవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం, పిల్లలకు అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, వృద్ధులకు వికలాంగులకు అత్యధిక పెన్షన్, ప్రతి ఒక్కరికి తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించి ప్రతి ఒక్కరి అభివృద్ధిని కోరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ షాలెం టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన డోన్ పట్టణంలోని ఇందిరా నగర్ ప్రాంతంలో పర్యటించి, పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరా నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త నూర్ భాష ఇటీవల రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో, పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా లభించే రూ. 2 లక్షల బీమా పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని ఎమ్మెల్యే కోట్ల మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం రూ. 100 సభ్యత్వ రుసుముతో కార్యకర్తలకు కొండంత అండగా నిలిచే ఈ బీమా పథకం, నూర్ భాష కుటుంబానికి ఆర్థికంగా ఊరటనిస్తుందని ఆకాంక్షించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే ఇందిరా నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా మరియు మౌలిక వసతుల కల్పన. రహదారుల మరమ్మతులు, మురుగు కాలువల నిర్వహణ. విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలను వ్యాపార రంగాలలో అభివృద్ధి పొందే విధంగా చూడడమే ముఖ్య ఉద్దేశం



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండల మహిళా పొదుపు లక్ష్మి సమైక్య నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాక్దర్శక్ ఎంపోవెర్మెంట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు డి ఆర్ డి ఏ వెలుగు వారి ఆధ్వర్యంలో , డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ సిజ్ఞాపూర్ ,"సహకారంతో మండల మహిళా సమైక్యలో పొదుపులక్ష్మి గ్రూపులో ఉండే మహిళలకు "వ్యాపారవృత్తి లో అభివృద్ధిచేందడం కోసం "ఉమేన్ ఎంటర్ప్రెనుర్ డెవోలోప్మెంట్ ప్రోగ్రాము" ను హాక్దర్శక్ ఎంపోవెర్మెంట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుగాలి ఈశ్వర్ నాయక్ చక్కని వ్యాపార నైపుణ్యానికి కావలసిన మెలకువలను పొదుపు మహిళలకు వారియొక్క ఆలోచన అభిప్రాయాలకు అనుగుణంగా విషయం విపులం గ చెప్పడం జరిగినది. ఇందులో భాగంగా పొదుపు మహిళకు వ్యాపారానికి కావలసిన స్థలాసేకరణ, పెట్టుబడి, సమయం విలువ,డబ్బు ను పొదుపు చేసి, రోజువారీ, నెలలవారి నిర్వహణచేసి, వ్యాపారంలో డబ్బుయొక్క ప్రాముఖ్యతను తెలియచేయడం, సిబిల్ స్కోర్ ను నిర్వహించడం, నిజ జీవితానికి సిబిల్ స్కోర్ యొక్క ప్రాముఖ్యత ను తెలియచేయడం, వివిధ రకాల వ్యాపారాలోన్స్ ముద్ర లోన్స్, పీఎం ఎఫ్ఎంఎల్, పీఎం ఈజిపి లోన్, గురించి వీటి వలన మహిళలు చిన్నచిన్న కుటీర ప్రదర్శనలు నిర్మించుకొని వ్యాపార సంఘంలో అభివృద్ధి చెందే విధంగా ఉండాలని సంక్షిపంగా వివరిస్తూ, వారు గవర్నమెంట్ కి సంబంధించిన సంక్షేమ పథకాలైన ఈ శరం, ఆయుష్మాన్ కార్డు, అగ్రిస్టాక్ కార్డు, పాన్ కార్డు,బీజూ ఎన్సిఎస్ రిజిస్ట్రేషన్, ఉద్యమరిజిస్ట్రేషన్, ఫాస్టై రిజిస్ట్రేషన్, విద్యలక్ష్మి లోన్స్, మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ పథకము సంవత్సరానికి కేవలం 436 రూపాయలు చెల్లిస్తే 50 సంవత్సరాల ఉన్న వ్యక్తి సహజంగా మరణిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షల బీమా సౌకర్యం ఉంటుంది, సురక్ష యోజన సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే 70 సంవత్సరంలోపు ఆవ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షల బీమా సౌకర్యం ఉంటుంది అదేవిధంగా అటల్ పింఛను యోజన అనేది మన వయసును బట్టి ప్రతినెల బ్యాంకు నుండి నగదు డిబెట్ కావడం వలన మనకు 60 సంవత్సరాల తర్వాత కేంద్రము ప్రతినెల మన అకౌంట్ నందు వెయ్యి 1000 నుండి 5000వేల రూపాయల వరకు జమ అయ్యే పథకం ఈ పథకము చాలా లాబదాయకంగా ఉంటుందని సూచించడం జరిగింది. అదేవిధంగా పథకాలగురించి విషయాపరిజ్ఞానం ఇవ్వడమే కాకుండా వీటిని అమలు అయ్యేవిధంగా హాక్దర్శక్ టీం వారు ఉచితంగా సేవలునందించడం జరుగుతుందన్నారు . హాక్దర్శక్ అనగా హాక్ అనగా వారి హక్కులు దర్శకుడు అనగా దారిచేర్చడం అని కొనియాడారు. ఈకార్యక్రమాన్ని సపోర్ట్ చేసిన నంద్యాల జిల్లా వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి , డీపీమ్ .బాబురావు , ఏపీఎం ఆదోని జ్యోతి , ప్రత్యేక ధన్యవాదములు.వెలుగు సీసీ లు. ఎన్ చెన్నయ్య, చెన్నయ్య , ఎస్. మహబూబ్ బి , మరియు అన్ని గ్రామాల వివో ఏలు ,పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# గూడూరు లో రోజు డోర్ టు డోర్ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి





గూడూరు పల్లెవెలుగు మార్చి 17

గూడూరు లో రెండోవ రోజు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడం జరిగిందని తెలిపారు.రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి బాట వేస్తుందని పేర్కొంటూ,రైతులు బలంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.మొత్తం మీద 2025-26 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 8985 కోట్ల రూపాయలను సుమారు 46 లక్షల రైతులకు మూడు విడతలుగా అందిచడం జరిగింది అన్నారు.అలాగే రైతన్నా మీకోసం ద్వారా కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలతో రైతులకు ఉపయోగపడేలాముందుకెళ్తుందని తెలియ జేసారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ సంక్షేమాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు,వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ పాఠశాల కేజీబీవీ సీట్లు పెంచాలి

**విద్యార్థుల వలసలు నివారించాలి**

**తహసిల్దార్ శ్రీనివాసులు కి**

**వినతి విద్యార్థి సంఘాలు**




ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 17

కర్నూలు జిల్లాలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ పాఠశాలల సీట్లు పెంచాలని ఎమ్మిగనూరు ఎమ్మార్వో శ్రీనివాసులకు కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ ఏ వి ఎఫ్ నాయకులు ఖాజా కృష్ణ పి ఆర్ ఎస్ వై ఎఫ్ నాయకులు రఘునాథ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్నటువంటి విద్యార్థులందరికి సీట్లు ఇవ్వాలని అదేవిధంగా కర్నూలు ప్రాంతం వలసలు ప్రాంతం తల్లిదండ్రు వలసలకు వెళ్లి వారి జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటారు వలసలకు వెళ్లే సమయంలో విద్యార్థులను ఎక్కడ వదిలి వెళ్లాలో తెలియక విద్యార్థులను కూడా తల్లిదండ్రుల వెంటనే తీసుకు వెళ్లడం జరుగుతుంది కర్నూల్ ప్రాంతంలో అక్షరాస్యతలో రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతమని ఈ ప్రాంతంలో బాల్య వివాహాలు నిరక్షరాస్యత నెలకొన్న పరిస్థితి ఉంటుంది కాబట్టి మా ప్రాంత ప్రజలు వలసలకు వెళ్లడం వలన అరకుర చదువులతో వారి విద్యార్థుల జీవితాలు ముగిసిపోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కస్తూర్బా పాఠశాలకు అప్లై చేసుకున్నటువంటి ప్రతి విద్యార్థి కాకుండా లిమిటెడ్ సీట్లు ఉండటం వలన కొంతమంది విద్యార్థులకు మాత్రమే సీట్లు రావడం జరుగుతుంది సీట్లు రాని విద్యార్థులు మొత్తం వలసలకు వెళ్లడం జరుగుతుంది దీనిని బట్టి చూస్తే బాల కార్మికులుగా తయారు కావడానికి అవకాశాలు ఇదే కాకుండా కొంతమంది చిన్న వయసులోనే బాల్యవివాహాలు కూడా చేయడం జరుగుతుంది కావున పై అధికారులు దీనిపై స్పందించి కర్నూల్ విద్యార్థినీయుల జీవితాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వీరేష్ ఉరుకుంద తదితర నాయకులు పాల్గొన్నారు

# యసి ఎస్టీ లను లక్ష్యాదకారులుగా చేస్తామని మౌసాగించించిన ప్రభుత్వం



పల్లె వెలుగు మార్చి 17

నెల్లూరు జిల్లా లోని ఇన్నోవా మరియు ఇతియస్ కార్లు ల యసి ఎస్టీ లబ్దిదారులు అందరూ ఈ కార్యక్రమం లో చైర్మన్ ఎంబెటి యేసునాయుడు మాట్లాడుతూ యసి ఎస్టీ లకు 2016 తో 2019 సంత్సరం లో ఇన్నోవా మరియు ఇతీయస్ కార్లు ను మంజూరుచేసియున్నారు. అప్పుటి ప్రభుత్వం యసి ఎస్టీ లను లక్ష్యాధిరులు చేస్తాను. అని చెప్పినారు. ఆ కారులును ప్రభుత్వ అఫిసులో అద్దెలకు పెట్టి దాని ద్వారా వచ్చే డబ్బులు ను వారు తీసుకొని కొంత వాయిదాలు కు, మిగినది వారి కుటుంబం కొరకు ఉపయోగించుకోవాలని అప్పటి ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. కానీ అప్పటి ప్రభుత్వం వారు మాకు ఎటువంటి న్యాయం చేయలేదు. అందువల్ల మేము టాక్స్ ఇన్సరెన్స్ మరియు మెయిటన్స్ నకు మేము మా భార్య మెడ లోని తాలూబోత్తులు కూడా తాకట్టు పెట్టి కట్టిన్నాము. కరోనా సమయం లో మా కార్లు మూడు సం // రాలు ఒక రోజు కూడా భాడుకు పోలేదు కాబట్టి ప్రభుత్వం వారు ఆ కరోనా సమయంలో కట్టావాసిన వాయిదాలు పూర్తిగా మాఓహి చేయాలనీ కోరుకుంటూన్నాము. ఈ కార్యక్రమం లో జిల్లా లోని లబ్దిదారులు జిల్లా రమేష్, బోడేద్దుల వెంకటేశ్వర్లు, యస్ రమేష్, రవి, మిశ్రా వెంకయ్య, మదన్ మోహన్, సుమన్, బాబు హరి మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కారం కోసం చర్యలు:ఏవో



మహానంది, పల్లె వెలుగు

రైతుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం నందిపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నేతలు గడప గడపకు తిరిగి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు.అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ల ద్వారా రైతులకు మూడు విడుతలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించడం జరిగిందని వివరించారు.రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతుకు సంబంధించి సూత్రాలను రూపొందించారని తెలిపారు.ఏవో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..మండలంలో పంటల అభివృద్ధి కోసం చేపట్టిన చర్యల గురించి వివరించారు. రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, బ్యాంకు రుణాలపై కూడా అవగాహన కల్పించి, రైతుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీ ఏఐఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.ఈ యాప్ ద్వారా రైతులకు పంట నమోదు, మార్కెట్ ధరలు, పంట నష్టాల, బీమా వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల యూనిటీ ఇన్చార్జి భాష్యం రాముడు గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు కిరణ్ కుమార్, నాయకులు మహేశ్వర రెడ్డి, చెన్నయ్య , రైతులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు అధికారులు అంటే చులకన

**గణతంత్ర దినోత్సవాలకు ఆహ్వానం పలకాల?**

**ఎంఈఓను ప్రశ్నిస్తున్న ఎంపీపీ**



దొర్నిపాడు మార్చి 18 పల్లె వెలుగు న్యూస్

స్వాతంత్ర దినోత్సవానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం పరిపాటి, కానీ గణతంత్ర దినోత్సవానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడానికి అధికారులు ప్రోటోకాల్ పాటించాలా? ప్రోటోకాల్ విషయంపై మంగళవారం జరిగిన సర్వసభ సమావేశంలో అధికారులపై ఎంపిపి మండిపడడం ఎంతవరకు సమంజసం అని అధికారులు ప్రజా ప్రతినిధులుచర్చించుకుంటున్నారు మంగళవారం ఎంపీపీ ఎంపీడీవో సావిత్రిలఅధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సర్పంచులకు ఇదే చివరి సర్వసభ్య సమావేశం కానీ జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలకు ప్రోటోకాల్ విషయంలో అధికారులు సరియైన గౌరవం ఇవ్వలేదని ఎంపీపీ మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండా ఇష్టం వచ్చినట్లు ఉపాధ్యాయులు వ్యవహరించారని ఎంఈఓ రామచంద్రయ్యను ప్రశ్నించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వారిని వదిలేసి అనర్హత కల్గిన వారికి చోటుచ్చారని ఆవేదన చెందారు. ఒక ఉపాధ్యాయులే రాజ్యాంగాన్ని అనుసరించక పోతే ఎలా అన్నారు.ఇక నుంచి అలాంటి సమస్యలను పునరావృతం కాకుండా చూసుకుంటామని ఎంఈఓ బదలిచ్చారు. గ్రామాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూఎస్ఏఈ సుప్రియకు సూచించారు. అనంతరం మండల స్థాయి అధికారులు ఆయా గ్రామాల అభివృద్ధి నివేదికలను సభలో చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శకుంతల రెడ్డి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు

# సాఫీగా మండల సర్వసభ్య సమావేశం





సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 17

సి బెళగల్ మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన ఎంపీడీవో రాణెమ్మ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు సర్వసభ్య సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు ,మరియు వివిధ శాఖల నుండి ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఎంపిడివో రాణెమ్మ వారి వారి శాఖల నుండి అమలవుతున్న పథకాల గురించి సభ్యులకు వివరించాలని తెలపగా మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో పంట నమోదు చేయుటకు ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన యాప్ ను ప్రవేశపెట్టిందని ఈ యాప్ ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్నవారు ఇన్స్టాల్ చేసుకోవాలని సభ్యులకు సూచించారు. రైతులకు పట్టాదారు పొలం పాస్ పుస్తకానికి ఆధార్ నెంబరు తప్పనిసరిగా లింక్ అయి ఉండాలని అప్పుడు మాత్రమే యాప్ ఓపెన్ అవుతుందని తెలిపారు. మండలంలో 10132 మంది రైతులకు గాను 5.47 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలియజేశారు. అనంతరం మండల పశువైద్యులు డాక్టర్ శృతి మాట్లాడుతూ మండలంలో వైద్య శాఖ తరపున పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, పశువులకు మసూచి టీకాలు ,4872 పశువులకు టీకాలు వేసామని అదేవిధంగా గాలికుంటు టీకాలు వేసామని సభ్యులకు తెలిపారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్ మాట్లాడుతూ మండల ప్రజలు నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్కరు నీటిని ఆదా చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వివిధ గ్రామాలకు 149 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని వాటికి 19 వర్కులను గుర్తించగా 9 వర్కులు ప్రారంభం కాగా 10 వర్కులు ఇంకా ప్రారంభించాల్సి ఉందని తెలియజేశారు. అనంతరం ఏపీవో రామన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం యొక్క పేరును వికసిత భారత్ విరామ్జీ గా మార్పు చేశారని గతంలో ఉన్న వందరోజుల పని దినాలను 125 రోజులకు పెంచారని గతంలో మాదిరిగా ఒకరికి బదులు మరొకరు పనికి వెళ్లే ప్రసక్తి లేదని ఎందుకంటే పని ప్రాంతంలో ఐరిస్ ద్వారా హాజరు తీసుకోవడం జరుగుతుందని సభ్యులకు వివరించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ మండల ప్రజలు విద్యాలయాలలో బాలికల కొరకు ప్రవేశాల ప్రారంభమయ్యాయని చేరదలచిన వారు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని వివరించారు. ఈ సర్వసభ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో రాణెమ్మ డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి డిప్యూటీ తహసిల్దార్ పురుషోత్తముడు, వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, మండల విద్యాధికారి కేఎస్ అదం భాష, పశు వైద్యులు శృతి ఏపీవో రామన్న, ఏపీఎం రమేష్, మెడికల్ ఆఫీసర్ మిథున్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనేనాయక్, పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్, వివిధ గ్రామాల నుండి సర్పంచులు ఎంపిటిసి సభ్యులు గ్రామ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు. మొత్తానికి సర్వసభ సమావేశం సజావుగా జరిగింది. ఏప్రిల్ రెండవ తారీకు సర్పంచులకు పదవి కాలం పూర్తి కావడంతో సర్వసభ్య సమావేశం సర్పంచులకు ఇదే చివరిది.

# శ్రీశైల క్షేత్రం నందు ఉగాది మహోత్సవాలలో ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనాలు







**నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ .**

పల్లె వెలుగు శ్రీశైలం.

ఉగాది సందర్భముగా శ్రీశైలం దేవస్థాన కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా స్వామి ,అమ్మవార్లను దర్శించుకునేలా సుమారు 1800 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల భద్రత మరియు ఆలయ భద్రతను దృష్టిలో ఉంచుకొని గుడి లోపలికి ప్రవేశించు మార్గాలలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (డి ఎఫ్ ఎం డి) హ్యాండ్ హోల్డ్ మెటల్ డిటెక్టర్ (హెచ్ హెచ్ ఎం డి) ల సహాయంతో ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. శ్రీశైల క్షేత్ర పరిసరాలను రోడ్డు ఓపెనింగ్ పార్టీల ద్వారా (ఆర్ ఓ పి) పోలీస్ జాగిలాల ద్వారా అనుమానం ఉన్న ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. అటవీమార్గం ద్వారా (కైలాష్ మార్గంలో) పాదయాత్రగా వేలాదిగా భక్తులు తరలి వస్తున్న భక్తులు, ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాహనాలకు మరియు భక్తుల రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలని టోయింగ్ వెహికల్ ద్వారా పార్కింగ్ ప్రదేశాలకు తరలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా తాగునీరు, భోజన వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, వైద్య శిబిరాలు తదితర సౌకర్యాల ఏర్పాటుపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరికీ స్వామి, అమ్మవార్ల దర్శనం జరిగేలా పటిష్ట ఏర్పాట్లు.. సి సి కెమెరాలు



మరియు డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల భద్రత మరియు వాహనాల రద్దీ పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు సుమారు లక్షకు పైగా స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుంటున్నారు. పోలీస్ వారి మార్గదర్శకాలను (సూచనలను) అనుసరిస్తూ ప్రశాంత వాతావరణంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని సురక్షితంగా మీగమ్యస్థానాలు చేరాలని భక్తులకు పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు.

# బిజెపి నాయకులపై దాడులు -తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు

మార్చి 18 పల్లె వెలుగు న్యూస్



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై వరుసగా జరుగుతున్న దాడులను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర బృందం మంగళవారం తెలంగాణ డీజీపీని కలిసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం డీజీపీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నా పోలీసులు మౌనంగా ఉంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సింది పోయి, భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని రామచందర్ రావు ఈ సందర్భంగా విమర్శించారు. ముఖ్యంగా చండూరు, పరిగి మరియు నల్గొండ ప్రాంతాలలో ఇటీవల జరిగిన వేర్వేరు సంఘటనలను ఫిర్యాదులో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ ప్రాంతాల్లో బిజెపి శ్రేణులపై దాడులు జరిగినప్పుడు పోలీసులు పక్షపాత వైఖరి ప్రదర్శించారని, బాధితులకు అండగా నిలవాల్సింది పోయి నిందితులకు సహకరిస్తున్నారని నేతలు ఆరోపించారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం.. అన్నదాతకు అండగా మన ప్రభుత్వం





**పల్లె వెలుగు -ప్యాపిలి**

రైతును రాజు చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నారని డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి రాజా రేణుక పేర్కొన్నారు. మంగళవారం ప్యాపిలి పట్టణంలోని 8వ వార్డులో అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల విడుదలపై ఘనంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు ఏడాదికి 20,000 పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన ప్రభుత్వం, ప్రస్తుతం మూడో విడత కింద ప్రతి రైతు ఖాతాలో 6,000 జమ చేసిందని తెలిపారు. సాగు సమయానికి ఈ నిధులు అందడం వల్ల రైతులకు ఎంతో భరోసా లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతును విస్మరించిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మార్కెట్ యార్డుల ద్వారా గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా, నేరుగా నగదు బదిలీ ద్వారా సాగు ఖర్చుల భారాన్ని తగ్గిస్తోందని కొనియాడారు. మాజీ ఎంపీటీసీ శ్రీ చల్లా వీరాంజనేయులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు శ చల్లా అనుదీప్ కుమార్ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి పథకం విశిష్టతను వివరించారు. దళారీల ప్రమేయం లేకుండా నేరుగా ఖాతాల్లోకి నగదు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు రైతులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడ్డివాములపై జాగ్రత్తలు తీసుకోండి

**- ఎస్ ఐ దిలీప్ కుమార్ గురజాల.**




**హోళగుంద పల్లె వెలుగు మార్చి 17**

పశువుల గ్రాస కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డివాములపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ ఐ దిలీప్ కుమార్ గురజాల అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోళగుంద మండల ప్రజలు పశువుల కొరకు గడ్డివాములు ఏర్పాటు చేసుకొని ఉన్నారు. ఈ సంవత్సరం వేసవికాలంలో విపరీతమైన ఎండలు ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎటువంటి ప్రమాదం జరగకుండా గడ్డివాములపై ఎలక్ట్రికల్ వైర్లు లేకుండా చూసుకోవాలి. ఏదైనా ఎలక్ట్రికల్ వైర్ల రాపిడి వలన అగ్ని ప్రమాదాలు ఏర్పడి గడ్డివాములు తగలబడి మీకు నష్టం చేకూరే అవకాశాలు ఉంటాయి. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ గడ్డివాములు పైన ఎటువంటి కరెంటు వైర్లు లేకుండా చూసుకుంటూ, గడ్డివాములు పైన తగిన కవర్లుతో కప్పి ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా మీ గడ్డివాములను కాపాడుకోవాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101 కి గాని, ఫైర్ కంట్రోల్ నెంబర్.+91 91001 08101 కు గాని ఫోన్ చేయాలన్నారు.

# నంద్యాలలో ఘనంగా ఇఫ్తార్ విందు: పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జుమ్మ మసీదులో ఇఫ్తార్ విందు.. ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసిన మాజీ ఎమ్మెల్యేశిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి. నంద్యాల పట్టణంలో రంజాన్ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక జుమ్మ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని చారిత్రాత్మక జుమ్మ మసీదులో ముస్లిం పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మసీదుకు చేరుకున్న ఆయనకు ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి పంక్తిలో కూర్చుని ఇఫ్తార్ విందు స్వీకరించారు. అనంతరం దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వారితో కలిసి నమాజ్ ఆచరించారు. పవిత్ర మాసంలో సేవా దృక్పథాన్ని చాటుకుంటూ.. ముస్లిం బాలికల మదరసా అభివృద్ధికి రవిచంద్రకిషోర్ రెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన చేసిన ఈ సాయం పట్ల మదరసా నిర్వాహకులు, ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు."రంజాన్ మాసం అంటేనే ప్రేమ, సహనం, మరియు దానధర్మాలకు ప్రతీక. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, మన నంద్యాలలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి. కోరుకుంటున్నారు.

# మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భీమవరం ముస్లిం మైనార్టీ నాయకులు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల మండలం భీమవరం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి , అబ్దుల్ వహాబ్, అబ్దుల్ ఖాదర్, మాలి భాష, చాంద్ భాషా, అలీ బాబు, అబ్దుల్ ముదలిఫ్, షఫీ ఉల్లా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో ఎస్ఐ విస్తృత తనిఖీలు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని నంద్యాల –గిద్దలూరు రహదారి బోయలకుంట్ల ఆర్చి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన ధృపత్రాలు, హెల్మెట్ లేని పరువురికి జరిమానాలు విధించారు. ఎస్సై మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్,బాల ఉసేని, రాజు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో వైసీపీ నిరసన: "కూటమి అంటేనే కల్తీ" అంటూ నేతల ధ్వజం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నేతల తీరుపై వైఎస్సార్సీపీ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పట్టణంలోని బొమ్మల సత్రం వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, కూటమి నేతల "అరాచకాలను" ఎండగడుతూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు చైర్మన్ బి.ఆర్.కె. నాయుడు తన పదవికి కలంకం తెచ్చారని వైసీపీ నేతలు మండిపడ్డారు. పవిత్రమైన పదవిలో ఉంటూ ఆయనకు సంబంధించిన "రాసలీలల" వీడియోలు బహిర్గతం కావడం సిగ్గుచేటని విమర్శించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డ్రగ్స్ కేసులో ఉన్నారని, ఇటువంటి వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టీటీడీ చైర్మన్ వ్యవహారంపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రశ్నించిన వారిపై దాడులు, వేధింపులకు దిగుతున్నారని ఆరోపించారు. "కూటమి అంటేనే కల్తీ.. లడ్డూ కల్తీ అని నిరూపించలేకపోయారు కానీ, వీరి పాలనలో నైతికత మాత్రం పూర్తిగా కల్తీ అయిపోయింది." వైసీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. వివాదాస్పద వీడియోల నేపథ్యంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్.కె. నాయుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏలూరు ఎంపీపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, రాజకీయ వేధింపులు, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కారురవికుమార్,సాయిరాంరెడ్డి, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్లు సుబ్బరాయుడు, నంద్యాల అసెంబ్లీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, వైసీపీ నాయకులు ఎర్రన్న, , బాస్కర్ రెడ్డి, మాలెపాటి ఆంజనేయులు, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



రహదారి నిబంధనలు పాటించడం అంటే మన ప్రాణాలను మనం కాపాడుకోవడమేనని, ప్రతి ఆటో డ్రైవర్ క్రమశిక్షణతో వాహనం నడిపి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ మన్సూర్ అలీ (మన్సూర్ రుద్దీన్) పర్యవేక్షణలో మంగళవారం కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు భారీ అవగాహన మరియు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. కళ్లు తెరిపించిన దృశ్య కావ్యాలు: ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు, ఇతర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. క్షణకాలం అజాగ్రత్త, మద్యం మత్తు, మితిమీరిన వేగం ప్రాణాలను ఎలా బలితీసుకుంటాయో ఈ వీడియోల ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ దృశ్యాలను చూసిన డ్రైవర్లు భావోద్వేగానికి లోనై, ఇకపై నిబంధనలు తప్పక పాటిస్తామని ప్రతినబూనారు. ట్రాఫిక్ సీఐ సూచనలు: ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సూచించారు. "నీ ఇంటికి నువ్వే వెలుగు.. నీ కోసం నీ కుటుంబం ఎదురుచూస్తుందని గుర్తుంచుకో" అంటూ డ్రైవర్లలో స్ఫూర్తిని నింపారు. ముఖ్య అంశాలు: అవగాహన: నిబంధనల అతిక్రమణ వల్ల కలిగే చట్టపరమైన ఇబ్బందులను వివరించారు. భద్రత: వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడకం ప్రాణాంతకమని హెచ్చరించారు. భారీ స్పందన: ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, పోలీసుల చొరవను అభినందించారు. వార్త సారాంశం: కర్నూలులో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సిలింగ్. నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడాలని సీఐ మన్సూర్ అలీ విజ్ఞప్తి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు వివాహ ఆహ్వానం

**కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యేలు గౌరు చరిత, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం విజయవాడలో పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి దంపతులతో పాటు, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రిని, మంత్రిని సందర్శించారు. శుభకార్యానికి సాదర ఆహ్వానం: వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న గౌరు జనార్దన్ రెడ్డి – సనాతనీల వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ముఖ్యమంత్రికి, నారా లోకేష్ కు వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మరియు మంత్రి లోకేష్ గారు ఎమ్మెల్యేల కుటుంబముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు వివాహ ఆహ్వానం కుటుంబ సమేతంగా కలిసిన ఎమ్మెల్యేలు గౌరు చరిత, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయవాడ, మార్చి 17: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మరియు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారిని మంగళవారం విజయవాడలో పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత, శ్రీ గౌరు వెంకటరెడ్డి దంపతులతో పాటు, అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రిని, మంత్రిని సందర్శించారు. శుభకార్యానికి సాదర ఆహ్వానం: వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో నిర్వహించనున్న గౌరు జనార్దన్ రెడ్డి – సనాతనీల వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ముఖ్యమంత్రికి, లోకేష్ గారికి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మరియు మంత్రి లోకేష్ ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# గజ్జహల్లిలో వడగండ్ల వాన









హోళగుంద పల్లె వెలుగు మార్చి 17

మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా వడగండ్ల వర్షం కురవడంతో ప్రజలు, వాహనదారులు ఇళ్లలోకి పరుగులు తీశారు. గత 15 రోజులుగా ఎండలతో ఉక్కిరిబిక్కిరైనా మండల వాసులు సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షంతో వాతావరణం చల్లబడి కొంత ఉపశమనం పొందారు. కురిసిన వర్షంతో పొలాల్లో పనులు ప్రారంభం అవుతాయని రైతుల ఆనందం వ్యక్తం చేశారు.

## ఉండుట్ల గ్రామంలో మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి, పంట దిలీప్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీ లో చేరిక



అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా మండలం గడివేముల మండలం ఉండుట్ల గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా రైతు మద్దతు ప్రభుత్వం అని టిడిపి పార్టీ మండల సీనియర్ నాయకుడు మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ దిలీప్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో ఉండుట్ల గ్రామంలో అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రైతులకు ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలు పంపిణీ చేశారు. రైతులతో మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి, పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని, ఎల్లప్పుడూ రైతు సేవలో ప్రభుత్వం ఉంటుందని, మండలంలో యూరియా అందుబాటులో పూర్తిస్థాయిలో ఉందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలను వేస్తూ లాభదాయక వ్యవసాయం చేయాలని, ప్రకృతి సేద్యం బిందు సేద్యం వంటి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయాన్ని కొనసాగించాలని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకాల గురించి చంద్రబాబునాయుడు గారు పేద ప్రజలకు ఎన్నో ఉచిత పథకాలు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఆ ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్న ప్రజలు ఆ ప్రభుత్వానికి మద్దతు ఉండాలని ఉద్దేశంతో వైసిపి పార్టీకి చెందిన దాదాపు 30 కుటుంబాలు ఈరోజు వీరి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకోవడం జరిగింది దోర్నాల రామ మద్దిలేటి, మరేళ్ళ శ్రీరాములు, మరేళ్ళ కిట్టు, బుగ్గనిపల్లె నాగేష్, బి నాగేంద్ర, దాసరి కిట్టు మరియు 25 కుటుంబాలు టిడిపి సీనియర్ నాయకులు మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పంట దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకొని టిడిపి పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో దేశం నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు నాయక్, రంగస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు: వీధినాటకంతో ఎం.ఐ.టి.ఎస్ విద్యార్థుల చైతన్యం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రహదారి నిబంధనలు పాటించడం బాధ్యత మాత్రమే కాదు, అది మన ప్రాణ రక్షణ కవచమని మదనపల్లికి చెందిన ఎం.ఐ.టి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చాటిచెప్పారు. మంగళవారం కర్నూలు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలైన రాజ్ విహార్ సెంటర్ మరియు సి-క్యాంప్ కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థుల సమన్వయంతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళ్లు తెరిపించిన 'డ్రంక్ అండ్ డ్రైవ్' వీధినాటకం ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వీధినాటకం చూపరులను ఆలోచింపజేసింది. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఒక కుటుంబం ఎలా రోడ్డున పడుతుందో, మితిమీరిన వేగం ఏ విధంగా మృత్యుపాశంగా మారుతుందో విద్యార్థులు తమ నటనతో కళ్లకు కట్టినట్లు చూపారు. ముఖ్య అంశాలు: ప్రాణమే ముఖ్యం: హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం విలాసం కాదు, అది అత్యవసరమని నినదించారు. యువతకు పిలుపు: ఇంజనీరింగ్ విద్యార్థులు స్వయంగా రంగంలోకి దిగి సమాజ మార్పు కోసం నడుం బిగించడం విశేషం. పోలీసుల సహకారం: ట్రాఫిక్ సి.ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అధికారుల ప్రశంసలు ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ.. "సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఇలాంటి సామాజిక అంశాలపై స్పందించడం అభినందనీయం. రాజ్‌విహార్, సి-క్యాంప్ వంటి రద్దీ ప్రదేశాలలో ఈ ప్రదర్శన ఇవ్వడం ద్వారా వేలాది మందికి అవగాహన కల్పించగలిగాము" అని పేర్కొన్నారు. మదనపల్లి నుంచి వచ్చి కర్నూలు వీధుల్లో విద్యార్థులు ప్రదర్శించిన ఈ చైతన్య యాత్రకు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

"నీ ఇంటికి నువ్వే వెలుగు.. తాగి వాహనం నడిపి ఆ వెలుగును ఆర్పేయకు!" – ఎం.ఐ.టి.ఎస్ విద్యార్థుల నినాదం.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా









కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూలు ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. వాహనాల తనిఖీలు...అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన...ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు. రహదారి భద్రత నిబంధనలు...రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు...మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# ప్రజలకు అన్నదాత సుఖీభవ డబ్బులు వివరాలు తెలుసుకున్న మండల అధ్యక్షులు కాశీం వలి







నందవరం పల్లె వెలుగు మార్చి 17

నందవరం మండలం నది కైరవాడి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ మండల కమిటీ సభ్యులు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాలలో జమ అయినటువంటి ఆరువేల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ సహకారంతో రైతుల పెట్టుబడి సాయం కింద ఒక సంవత్సరానికి 20000 ప్రకారం రైతుల ఖాతాలలో మూడు విడతలుగా జమ చేయడం జరిగినదని తెలుపుతూ రైతులకు బిందు సేద్యం ద్వారా 90% సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పించడం అరటి బ్లాక్ బెర్రీ పొగాకు గవర్నమెంట్ ధర కొనుగోలు చేయడంతో పాటు సంక్షేమం అభివృద్ధిని రెండు కల్లుగా పెట్టుకొని మా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జై నాగేశ్వర రెడ్డి సహకారంతో నందవరం మండలంలో దాదాపు గ్రామాలలో ఐదు కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగింది . అదేవిధంగా అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిషన్ యోజన పథకం కింద మండలంలో 12739 రైతుల ఖాతాలలో దాదాపు 7 కోట్ల 32 లక్షల రూపాయలు జమ చేయడం జరిగినది . మండల పార్టీ తరఫున మా ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి నారా లోకేష్ బాబు కి పవన్ కళ్యాణ్ కి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి రైతుల తరఫున ధన్యవాదాలు తెలుపుకొనుచున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఖాసిం వలి, వీరారెడ్డి వీరేష్, సత్య రెడ్డి ,పరశురాము, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రచార కార్యదర్శికి సన్మానం









కోసిగి, మార్చి 17 (పల్లెవేలుగు):

ఆంద్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కోసిగి కు చెందిన గడ్డం ఈరన్న ఎంపిక కావడం హర్షణీయమని కోసిగి పద్మశాలి సంక్షేమ సంఘం కులబాంధవులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు వీరేష్ స్వామి. కులబాంధవులు ఆద్వర్యంలో శాలువా, పూలమాలలు వేసీ ఘనంగా సన్మానం చేశారు. జిల్లాలోని భారుమూల ప్రాంతం నుంచి రాష్ట్ర కమిటీలో కోసిగి వాసికి స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. పద్మశాలి సామాజిక వర్గం అభివృద్ధి కృషి చేయాలని ఆయనను ఆక్షాంక్షించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సంఘం నాయకులు వై.ఆంజనేయ, జేరుబండి ఈరన్న. గడ్డం శ్రీనివాసులు, శ్రీరాములు క్యాతారి వెంకటేష్, జీఎన్ ఈరన్న, యూత్ సంఘం సభ్యులు రామాంజినేయులు, వగ్గ చంద్ర నీలి రామకృష్ణ, నీలి రామాంజినేయులు, మెడికల్ చాబు, గాలి శ్రీను. జేరుబండి ఈరేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడి మృతి నివాళి అర్పించిన ఎమ్మెల్యే



సి బెళగల్ పల్లెవెలుగు మార్చి 17

సి.బెళగల్ మండలం గుండ్రేవుల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజి ఎంపీటీసీ బజారిగౌడ్ (75) అనారోగ్య కారణంతో మరణించాడని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మృత దేహాన్ని సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్ నియోజకవర్గం -గుండెపోటుతో వ్యక్తి మృతి

కలసపాడు, మార్చి 17 (పల్లె వెలుగు)



మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన రామిరెడ్డి గారి పాలకొలను వెంకటరెడ్డి మంగళవారం ఉదయం 9 గంటలకు గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతునికి ముగ్గురు కూతుర్లు భార్య నారాయణమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది కావున ప్రభుత్వం సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు వెంకటరెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## ఆత్మీయతే మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్





మహానంది, పల్లె వెలుగు

ఆత్మీయతే మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని గ్రామ ప్రముఖులు మంగమ్మగారి పెద్దరాముడు, బండి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మహానంది మండలం బొల్లవరం గ్రామంలో ముస్లిం సోదరులకు ఆనవాయితీ ప్రకారం 10వ సంవత్సరం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మనోహర్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## ఇ ఎస్ ఐ హాస్పిటల్ ను కర్నూలుకు తరలించడం ఆపాలి



ఆదోని (పల్లె వెలుగు):



వైద్యం కార్మికులకు అందించాలి--కార్మిక సంఘాలు ఈఎస్ఐ చందా దారులు డిమాండ్లి. ఈరోజు ఈఎస్ఐ లబ్ధిదారుల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ గోపాల్ తిప్పన్న నాయకులు ఈరన్న,ఈఎస్ఐ లబ్ధిదారులు భాష,, మున్సిపల్ వర్కర్లు సోమన్న అహ్మద్ మాట్లాడుతూ గత 50 సంవత్సరములు మన ఆదోనిలో ఈఎస్ఐ హాస్పిటల్స్ సౌకర్యం ఏర్పాటు చేశారని కార్మికుల చెందాదారులుగా ఉంటూ వైద్యం లభిస్తుందని ఆశించేవారు ఇప్పుడు ఈఎస్ఐను రెండు భాగాలుగా చేసి ఈస్ట్ వెస్ట్ అని వైద్యం అందిస్తున్నారని అయితే ఈస్ట్ లో పని పడకల ఆసుపత్రి ఉన్న ఇప్పటికి మెరుగైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇక్కడ డాక్టర్లు , మరియు ఈసీజీ మందుల కొరత ఉండటం వలన ఈఎస్ఐ లబ్ధిదారులకు వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పుడున్న ప్రభుత్వం ఈఎస్ఐ హాస్పిటల్ కర్నూలుకు తరలించాలని ఆలోచన ఉందని దీనిని తక్షణమే విరమించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈఎస్ఐ లబ్ధిదారులు 3000 మంది కుటుంబాలు ఉన్నాయని వీటితోపాటు చుట్టూ ప్రక్కల ఎమ్మిగనూరు ఆలూరు పత్తికొండ ప్రాంతాల వారు ఉన్నారని కార్మికులకు మెరుగైన వైద్యం వాస్తుందని వచ్చి వైద్యం అందక నిరుత్సాహంతో వెళ్లిపోతున్నారు అన్నారు కావున ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మరియు అధికారులు ఈఎస్ఐ లబ్ధిదారులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలుకు తరలించడం ఆపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర తిక్కప్ప శంకర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు

సుంకర రాజేంద్ర ప్రసాద్ గెలుపు ఏ ,ఐ ,ఎల్, యు, (ఐలు)హర్షం,





ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 17

ఆలిండియా లాయర్స్ యూనియన్ దేశ అధ్యక్షుడు సుంకర రాజేంద్ర ప్రసాద్ రాష్ట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు లేకుండా వరుసగా మూడో సారి గెలవడం నిజాయితీ గల న్యాయవాదుల గొప్ప విజయం అని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అడ్డాకుల తిమ్మప్ప హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు బార్ రూమ్ లో న్యాయవాదుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి ఎన్నికల్లో డబ్బు,మద్యం ఏరులై పారిందన్నారు. వీటన్నింటినీ తట్టుకొని ఆలిండియా లాయర్స్ యూనియన్ అభ్యర్థి గెలవడం న్యాయవాదుల్లో తమ సంఘం పట్ల విలువలకు,నీతి, నిజాయితీ కి నిదర్శనం అని కొనియాడారు.సుంకర రాజేంద్ర ప్రసాద్ గెలుపు రాబోయే రోజుల్లో న్యాయవాదులకు రక్షణ కవచం లాంటిదని పేర్కొనారు న్యాయవాదుల సమస్యలతో పాటు సామాజిక సమస్యల పట్ల అంకిత భావం తో పని చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఎమ్మిగనూరు కమిటి అధ్యక్షుడు పి.రషీదుల్లా పట్టణ నాయకులు డి రామమూర్తి, జి.మల్లికార్జున, వై.మధు,దస్తగిరి భాష,వినోద్ సీనియర్ నాయకులు ఓ.నారాయణ, సల్మాన్ , న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి







జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.

మహబూబాబాద్, మార్చి 17

మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు. హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు. హాస్పిటల్ లోని సిబ్బంది హాజరు పట్టిక, స్టోర్ స్టాక్ రిజిస్టర్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, డ్యూటీ ఆర్డర్స్, రిజిస్టర్, వైద్య పరీక్షలు నిర్వహించే ఇండెంట్ రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ లను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హాస్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. వివిధ ఆరోగ్య సమస్యల వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి నిరుపేద సామాన్య ప్రజలు తదితరులు వైద్యం కోసం వస్తారని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు, ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో నాణ్యమైన, వేగమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలు, డయాలసిస్ పేషంట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పేషంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు, చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేయాలని, హాస్పిటల్ ప్రాంతంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. హాస్పిటల్ లో పేషెంట్లకు, వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక





ఆకినపల్లిగ్రామ అధ్యక్షులుగా దూడపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సప్పిడి రమాకాంత్

అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్

మొగుళ్ళపల్లి, పల్లె వెలుగు ప్రతినిధి మార్చి17

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలంలో ఆకెనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనార్టీ అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన వెనుకబడిన కులాల గూర్చి క్లుప్తంగా రాజ్యాంగంలో పొందపరిచి మనకు రాజ్యాంగాన్ని అందించాడని ఈరోజు మనము అనుభవించే ఫలాలు అన్నీ కూడా రాజ్యాంగ ఫలితమేనని అన్నారు ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ రిజర్వేషన్ అన్ని కూడా 10 సంవత్సరాలలో అందరు కూడా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమాజంలో అందరూ సమానంగా ఉండాలని 10 సంవత్సరాల వరకు రిజర్వేషన్లు వర్తింపజేయాలని రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ ఈ రిజర్వేషన్లు సరిగా అమలు చేయకపోవడం వలన ఇంకా కొనసాగుతున్నాయని , సమాజంలో ఇంకా అంటరానితనం అస్పృశ్యత ఉందని ఇవి పోయినప్పుడు మాత్రమే అందరం సమానంగా ఎలాంటి రిజర్వేషన్స్ లేకుండా ముందుకు వెళ్తామని అన్నారు అనంతర ఆక్కినపల్లి గ్రామ అధ్యక్షులుగా దూడపాక భద్రయ్య, ఉపాధ్యక్షులు: గజ్జి రమేష్ యాదవ్, బోయిని రాజు, ప్రధాన కార్యదర్శిగా సప్పిడి రమాకాంత్,కార్యదర్శులుగా మెట్టు వెంకటస్వామి , గండు సతీష్, ముషం అజయ్ నేత, దూడపాక శ్రీనివాసు, కోశాధికారి దూడపాక సమ్మయ్య, ఆర్గనైజర్ సెక్రెటరీ దూడపాక తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా బండి సుదర్శన్ గౌడ్, బైరగోని లవ్వయ్య, రొంటాల సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవైసీ జిల్లా నాయకులు మంద సాంబయ్య, బండారి రాజు నియోజకవర్గ ఇన్చార్జి అరకొండ రాజయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల భద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అంతడుపుల సారంగపాణి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బలిమెల అమరవీరుల కుటుంబాలకు ఇండ్ల పట్టాలు

పల్లె వెలుగు మార్చి 17



రెండు వేల ఎనిమిదిలో జరిగిన బలిమెల ఘటనలో ప్రాణాలు అర్పించిన ముప్పైమూడు మంది అమరవీరుల కుటుంబాలకు ఇండ్ల పట్టాలను తెలంగాణ పోలీసు శాఖ అందజేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసు శాఖాధిపతి పాల్గొని అమరవీరుల కుటుంబ సభ్యులకు పత్రాలను అందించారు. పద్దెనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న ఈ సమస్యకు ప్రభుత్వం చొరవతో పరిష్కారం లభించిందని ఆయన తెలిపారు. బలిమెల ఘటనలో విధి నిర్వహణలో భాగంగా ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది దేశ సేవకు అంకితభావానికి ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. వారి త్యాగాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదని అన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఇండ్ల పట్టాల సమస్యకు ప్రభుత్వం స్పందించిందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రక్రియ వేగవంతమై, పద్దెనిమిదేళ్ల తర్వాత వారి ఆశ నెరవేరిందని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహన







**కేసముద్రం, మార్చి 17**

కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా శాస్త్రవేత్తలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై కల్వల క్లస్టర్ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ సోల్లెటి జైపాల్ రెడ్డి హాజరై రైతులకు సేంద్రియ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువులు, జీలుగ, జనుము వాడకం, జీవామృతం తయారీ, భూసార పరీక్షలపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల భూములు చౌడుభారి పంట దిగుబడులు బాగా తగ్గిపోయి, రైతులకు నష్టం వచ్చే అవకాశం ఉందని, భూ కాలుష్యం, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి, మానవుల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని, కావున రైతు సోదరులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు కిట్లు, క్యాలెండర్ లను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, లావణ్య, రవివర్మ, కృషి సఖీలు అశ్విని, అరుణ, రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలే నిరంకుశత్వానికి ప్రతీకలు: మంత్రి పొంగులేటి



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు. కేటీఆర్ అహంకార వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారన్న మంత్రి. ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే తీర్పు చెప్పారని వ్యాఖ్య అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజాస్వామ్య విలువలను గౌరవించకుండా నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే నిరంకుశత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారని ఆరోపిస్తూ, వారు తరచూ కట్టు కథలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మాటల గారడీలతో రాజకీయాలు చేయడం ఆ పార్టీ నాయకులకు అలవాటైపోయిందని విమర్శించారు. అసెంబ్లీలో జరిగిన చర్చల సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తన ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా కేటీఆర్ మాట్లాడుతున్న తీరు అహంకారాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించడం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని సూచించారు. అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పును కూడా ప్రశ్నించడం వారి వైఖరిని స్పష్టంగా చూపిస్తోందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టసభకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయాలను ప్రశ్నించడం ద్వారా బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ వ్యవస్థను చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల తరఫున పనిచేయాల్సిన ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించకుండా రాజకీయ విమర్శలకే పరిమితమైందని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన సమాధానం ఇచ్చారని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన పార్టీగా బీఆర్ఎస్ మారిందని, అందుకే ప్రజల్లో తిరిగి నిలబడేందుకు వారు రాజకీయ ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఆ పార్టీ పాలనను తిరస్కరించారని, ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. విమర్శలతో కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడమే నిజమైన రాజకీయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# వెలుగుమట్ల బాధితులకు పట్టాల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం



**(పల్లె వెలుగు):**

ప్రజా పోరాటాలకు విజయం. 411 మంది బాధితులకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం. 750 ఇండ్లు కూల్చివేసి కొందరికే పట్టాలివ్వడంపై బాధితుల అభ్యంతరం. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్న కవిత. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇండ్ల కూల్చివేత వ్యవహారంలో ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చింది. అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి మరియు ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇండ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని అధికారికంగా ప్రకటించింది. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తే తప్పకుండా విజయం సాధిస్తాయనే విషయం ఈ పరిణామంతో మరోసారి నిరూపితమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై బాధితుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. వెలుగుమట్ల గ్రామంలో సుమారు 750 మంది పేదల ఇండ్లను ప్రభుత్వం కూలగొట్టిందని, కానీ ఇప్పుడు కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇస్తామని చెప్పడం సరికాదని బాధితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన బాధితులకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని, తమకు అన్యాయం జరిగిందనే ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. కేవలం సగం మందికి మాత్రమే న్యాయం చేసి మిగిలిన వారిని గాలికి వదిలేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆందోళనకారులు స్పష్టం చేస్తున్నారు. పట్టాల పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, బాధితులందరికీ న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేక నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన ఈ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు సీనియర్ జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ మార్చి 18వ తేదీన (బుధవారం) ఖమ్మంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో బాధితులతో మరియు సంబంధిత వర్గాలతో మాట్లాడి అసలు వాస్తవాలను వెలికితీయనుంది.

# రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం

**అన్నదాత సుఖీభవపీ ,యం, కిషన్**

**గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న**





**నందవరం పల్లె వెలుగు మార్చి 17**

నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతుల ఖాతాలలో జమ అయినటువంటి ఆరువేల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ సహకారంతో రైతుల పెట్టుబడి సాయం కింద ఒక సంవత్సరానికి 20000 ప్రకారం రైతుల ఖాతాలలో మూడు విడతలుగా జమ చేయడం జరిగినదని తెలుపుతూ రైతులకు బిందు సేద్యం ద్వారా 90% సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం కల్పించడం అరటి బ్లాక్ బెర్రీ పొగాకు గవర్నమెంట్ ధర కొనుగోలు చేయడంతో పాటు సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లుగా పెట్టుకొని మా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జై నాగేశ్వర రెడ్డి సహకారంతో అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిషన్ యోజన పథకం కింద మండలంలో 12739 రైతుల ఖాతాలలో దాదాపు 7 కోట్ల 32 లక్షల రూపాయలు జమ చేయడం జరిగినది . మండల పార్టీ తరఫున మా ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి నారా లోకేష్ బాబు కి పవన్ కళ్యాణ్ కి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ,వీఆర్వో రవి, ఆర్ బి కే ,రఘువీరా, టిడిపి నాయకులు ఈరన్న జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచూరులో ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటుకై రాజ్యసభలో డిమాండ్

**రాజ్యసభ సభ్యురాలు ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ అధినేత సుధా**




**నారాయణమూర్తి.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని డివిజన్ లోని ఆదోని , మంత్రాలయం , ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు అత్యంత సమీపంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరులో ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటు అవశ్యకతను రాజ్యసభలో రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సుధా నారాయణమూర్తి ఎంతో చక్కగా వివరించారు. కర్ణాటక రాష్ట్రంలో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎయిమ్స్ ఆస్పత్రి లేదని తాను ఈ ఆసుపత్రిని బెంగళూరులోనూ హుబ్లీ లోను ధార్వాడ్ లోను ఏర్పాటు చేయాలని కోరడం లేదని అత్యంత వెనుకబడిన పేదరికంతో సతమతమవుతున్న దక్షిణ కర్ణాటకలోని రాయచూర్ లో ఏర్పాటు చేయాలని కోరారు వందల సంవత్సరాలుగా ఇక్కడ ప్రజలు ఉపాధి లేక సరైన సంపాదన లేక సంపాదించింది కూడా ఆరోగ్యంపైనే ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బెంగళూరు వంటి పట్టణాల్లో సైతం ఆరోగ్యం కోసం ఖర్చు చేయండి డబ్బులు ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యం కోసం ఖర్చు పెడుతున్నారని అందువల్ల రాయచూర్ ప్రాంతంలో ఎయిమ్స్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రిని రాయచూరులో ఏర్పాటు చేయాలని కోరారు. రాజ్యసభలో రాయచూరు ప్రాంతానికి ఎయిమ్స్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరిన రాజ్యసభ సభ్యురాలి ఆదోని ప్రాంతం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు.

పల్లె వెలుగు

బుధవారం 18/03/2026

# కాంగ్రెస్ పాలన డిజాస్టర్‌లా మారింది: అసెంబ్లీలో కేటీఆర్ విమర్శలు



(పల్లె వెలుగు):

గవర్నర్ ప్రసంగంపై చర్చలో ప్రభుత్వంపై దాడి. ఆరు గ్యారంటీల అమలు ఎక్కడికి పోయిందని ప్రశ్న. కాంగ్రెస్ గ్యారంటీలకు ప్రజల్లో జీరో విలువ ఉందని వ్యాఖ్య. తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు కనిపించడంలేదని, ప్రభుత్వం డిజాస్టర్ పాలన కొనసాగిస్తోందని ఆయన మండిపడ్డారు. ఉగాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. కానీ ప్రజల జీవితాల్లో వెలుగులు కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్న విధానంతో పాలన సాగిస్తోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎగనామాలు, పంగనామాలు ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్నారని, వాటి పరిస్థితి ఏమైందో ప్రభుత్వం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ కార్డులు ఇప్పుడు బాకీ కార్డులుగా మారాయని కేటీఆర్ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఇండియా క్రికెట్‌లో టీ20 ప్రపంచ కప్ గెలిచిందని, అదే 420 ప్రపంచ కప్ పెడితే కాంగ్రెస్ మొదటి స్థానంలో ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చిన్న పని చేసి పెద్దగా చెప్పుకుంటోందని కేటీఆర్ అన్నారు. నేనే రాజు, నేనే మంత్రి అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ప్రభుత్వం మొదట చేసిన సంతకం ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఆ ఫైల్ మాయమైందని ఆరోపిస్తూ దాని గురించి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఇళ్లకు జీరో విలువ అంటూ ప్రభుత్వం వ్యాఖ్యానించడం సరైంది కాదని కేటీఆర్ అన్నారు. నిజానికి ముఖ్యమంత్రి చేసిన తొలి సంతకానికే జీరో విలువ ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ కార్డులు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీరో విలువ ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను తాను కర్ణుడిగా పోల్చుకుంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు దానకర్ణుడిలా కనిపించిన ఆయన ఇప్పుడు కుంభకర్ణుడిలా మారిపోయారని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు డిక్లరేషన్లు ప్రకటించేందుకు ఢిల్లీ నుంచి విమానాల్లో వచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం వినియోగిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అసెంబ్లీలో డిమాండ్ చేశారు.

# భారత తీరానికి చేరిన ఎల్పీజీ నౌకల సిబ్బందితో భేటీ





**శివాలిక్, నందా దేవి నౌకల సిబ్బందిని అభినందించిన అధికారులు... హోర్ముజ్ జలసంధి మార్గంలో సురక్షిత ప్రయాణంపై ప్రశంసలు.. సముద్ర రవాణా భద్రతకు భారత్ కట్టుబాటు**

(పల్లె వెలుగు):

భారత జెండాతో నడిచే ఎల్పీజీ నౌకలు శివాలిక్, నందా దేవి సురక్షితంగా భారత తీరాలకు చేరుకున్న అనంతరం వాటి సిబ్బందితో అధికారులు సమావేశమయ్యారు. పర్షియన్ గల్ఫ్ మరియు వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన హోర్ముజ్ జలసంధి మార్గంలో ప్రయాణించిన ఈ నౌకల సిబ్బంది ధైర్యం, క్రమశిక్షణను అధికారులు అభినందించారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో సముద్ర మార్గాల్లో భద్రత అత్యంత కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి వంటి వ్యూహాత్మక మార్గాల్లో సురక్షిత ప్రయాణం కోసం అప్రమత్తత, సమన్వయం, బాధ్యతాయుత వ్యవహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ నౌకల సిబ్బంది చూపిన నిబద్ధత సముద్ర రవాణా భద్రతకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారతదేశం తన సముద్ర సిబ్బంది భద్రత, సంక్షేమానికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని అధికారులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర మార్గాల్లో పనిచేస్తున్న భారతీయ నావికుల భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ సముద్ర రవాణా రంగాన్ని మరింత సురక్షితంగా, సమర్థవంతంగా కొనసాగించేందుకు కట్టుబడి ఉందని అధికారులు స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే సముద్ర మార్గాల భద్రతకు భారత్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

# మూసీ పునరుజ్జీవనానికి భగీరథ ప్రయత్నం



(పల్లె వెలుగు):

గోదావరి జలాలతో మూసీకి పునర్జన్మ కల్పించాలన్న లక్ష్యం. బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందని ఆరోపణ. ఉప్పల్, ఎల్బీనగర్ అభివృద్ధికి భారీ నిధులు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసేందుకు గోదావరి జలాలను తీసుకువచ్చే కార్యక్రమంపై ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ నదికి కొత్త జీవం ఇవ్వడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్న సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో మల్కాజిగిరి కార్పొరేషన్ కార్యాలయానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ, గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజా నిధులు సరైన విధంగా వినియోగం కాలేదని విమర్శించారు. జీహెచ్ఎంసీ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ద్వారా అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. అభివృద్ధి పనులకు కంటే దోపిడీకే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ఆయన తెలిపారు. రెండేళ్లలోనే ఉప్పల్ మరియు ఎల్బీనగర్ నియోజకవర్గాల అభివృద్ధికి ఐదు వందల కోట్లకు పైగా నిధులు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సేవా సంస్థల అభివృద్ధి కోసం ఈ నిధులు వినియోగిస్తున్నామని చెప్పారు. మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమం నగర అభివృద్ధికి కీలకమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గోదావరి జలాలను మూసీకి తీసుకురావడం ద్వారా నది పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు నగరానికి కొత్త అందం చేకూరుతుందని తెలిపారు. నగర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఉప్పల్ ఇన్‌చార్జులు తోటకూర వజ్రేష్ యాదవ్, మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, రాపోలు రాములు, పావని తదితరులు హాజరయ్యారు. అలాగే ఎల్బీనగర్ నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకంలో ముందుండి నడిపిస్తాం

**ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి.**

**టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసే ఆది క్రిష్ణమ్మ**





ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని నియోజకవర్గం లోని ఆదోని మండలం మండగిరి గ్రామ పంచాయితీ నందు పద్మావతి నగర్ నందు కాలిని వాసులు గత ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ సంప్రదించి వారి కాలిని విద్యుత్తు సమస్యలపై దృష్టికి తీసుకురావడం తో కరెంటు పోల్స్ కావాలని చెప్పడంతో వెంటనే కాలనీవాసులకు ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి దృష్టికి తీసుకుని వెళ్లిగా విద్యుత్ అధికారులతో మాట్లాడి కరెంట్ పోల్స్ వేయించడం జరిగినది సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఎమ్మెల్యే పార్థసారథి గారికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసే ఆది కృష్ణమ్మ మరియు విద్యుత్ శాఖ ఉన్నతది అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీసీల్ ప్రధానకార్యదర్శి వడ్డేమాన్ గోపాల్ టిడిపి నాయకులు సాదిక్ వలి,సోమిరెడ్డి, లక్ష్మిరెడ్డి, బాబురావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముళ్ళకంపలను తొలగించి అగ్ని ప్రమాదాలు నివారించండి

**అధికారులకు విన్నవించిన నూర్ అహ్మద్.**





ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని పట్టణం మరియు శివారులలో పెరిగిన ముళ్ల కంపల వల్ల ప్రస్తుతం వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి కావున పురపాలక మరియు పంచాయతీ అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని, ముళ్ళ చెట్లను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ కోరారు. ముళ్ల కంపల వల్ల తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నేడు ఆయన ఆదోని యం.ఐ.జి. కాలనీలో పర్యటించి జ్యోతిర్మయి డిగ్రీ కళాశాల వెనుక ఉన్న సెల్ టవర్ల చుట్టూ ప్రమాదకరంగా పెరిగిన ముళ్ల పొదలను పరిశీలించారు. వేసవిలో చెత్త చెదారం ముళ్ల పొదలను ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా అగ్ని ప్రమాదాలను, గాలి ద్వారా వ్యాప్తి చెందే రోగాలను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు నూర్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com